జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 31-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 355 పేజీలు: 4 వెల : రూ.7

## కోసంగిపురం జంక్షన్ అడ్డాగా..
# జీడిపప్పు అక్రమ రవాణా






* వే బిల్లుల్లేకుండా ప్రైవేటు బస్సుల్లో ఇతర ప్రాంతాలకు తరలింపు
* కోట్లాది రూపాయల పన్నులు ఎగవేత
* ప్రభుత్వ ఆదాయానికి గండి
* పట్టపగలే తరలిపోతున్నా పట్టించుకోని జీఎస్టీ, పోలీసు అధికారులు
* నెలవారీ మామూళ్లు అందుతుండడమే కారణమంటున్న కొందరు వ్యాపారులు

**పలాస, మే 30 (వార్త):** పలాసలో జీడిపప్పు అక్రమంగా రవాణా అవుతోంది. జీడిపప్పు ఉత్పత్తిదారులు ప్రైవేటు బస్సుల్లో జీడిపప్పును అక్రమంగా తరలిస్తు కోట్లాది రూపాయల పన్నులు ఎగవేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పలాస సమీపంలోని ఇండస్ట్రీయల్ ఏరియా నుంచి జీడిపప్పును కోసంగిపురం జంక్షన్‌కు అక్కడి నుంచి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు ప్రైవేట్ ట్రావెలర్స్ ద్వారా తరలిపోతోంది. పలాస పారిశ్రామిక వాడలోని జీడి ఫ్యాక్టరీల వద్దకు వెళ్ళి సుమారు పదేసి క్వింటాలు చొప్పున లోడింగ్ చేసి జీడి పప్పును అక్రమంగా తరలించి లక్షలాది రూపాయలు అర్జిస్తున్నట్లు తెలుస్తుంది. జీడిపప్పు తో పాటు ఇతర ఉత్పత్తులు ఏవైనా గూడ్స్ ట్రాన్స్ పోర్ట్ సర్వీసుల ద్వారా గూడ్స్ క్యారియర్ లలో మాత్రమే తీసుకెళ్లాల్సిన ఉండగా ఎటువంటి అనుమతులు, వే బిల్లులు లేకుండా బస్సుల కింద, వెనుక భాగంలో, బస్సు టాప్‌లపై జీడిపప్పు డబ్బాలు లోడింగ్ చేస్తున్నారు. జీడిపప్పు అక్రమ రవాణాకు కోసంగిపురం జంక్షన్ ప్రధాన కేంద్రంగా మారింది. పలాస నియోజకవర్గంలోని పలాస, పలాస రూరల్ మండలంతో పాటు, వజ్రపుకొత్తూరు, మందస, హరిపురం తదితర ప్రాంతాలలోని జీడి కర్మాగారాల నుంచి ఆటోలు, లగేజి ఆటోలు, కార్లు, వ్యాన్లు, టాటా ఏసీలలో జీడిపప్పును కోసంగిపురం జంక్షన్‌కు తీసుకొచ్చి ప్రైవేటు బస్సుల్లో ఎక్కిస్తున్నారు. వీరికి కొందరు జీఎస్టీ, పోలీసు, ట్రాన్స్‌పోర్టు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, నెలవారీ మామూళ్లు అందుతుండడంతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోజుకు సుమారు రెండు టన్నుల జీడిపప్పును తరలిపోతోంది. పాసింజర్లను తీసుకెళ్ళే ప్రైవేటు బస్సులు ప్రయాణీకుల లగేజీలను మాత్రమే తీసుకెళ్లాలనే నిబంధనలు గాలికొదిలేసి బిల్లులు లేని అక్రమ రవాణా ద్వారా డిమాండ్‌ను బట్టి సొమ్ములు పిండుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రైవేట్ ట్రావెలర్స్ అయితే ఏకంగా ఏకంగా జీడి ఫ్యాక్టరీల నుంచి జీడిపప్పును అక్రమ రవాణా చేస్తున్నాయి. ఈ విషయమై స్థానిక మోటారు వెహికల్ ఇన్ స్పెక్టర్ వై.శ్రీనివాసరావు వివరణ కోరగా పాసింజర్ లను తీసుకెళ్లే ప్రైవేటు బస్సులలో జీడిపప్పు వంటి గూడ్స్ మెటీరియల్ తీసుకు వెళ్లకూడదన్నారు. జీడి పప్పు అక్రమంగా తరలిస్తున్న ప్రైవేటు బస్సును పట్టుకుని రూ.10 వేలు జరిమానా విధించామని చెప్పారు. జీ ఎస్టీ అధికారులు దృష్టి సారించి అనుమతులు లేకుండా జీడిపప్పును తరలిస్తున్న బస్సులపై పెద్ద మొత్తంలో అపరాధ రుసుము విధించాలని సూచించారు.

## వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా..
# స్వరూప్



* సిక్కోలుకు పెద్దపీట * ఐదుగురికి అవకాశం
* రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మెంటాడ స్వరూప్
* కార్యదర్శిగా యర్రా చక్రవర్తి * నియామక ఉత్తర్వులు జారీ చేసిన పార్టీ రాష్ట్ర కార్యాలయం

**శ్రీకాకుళం, మే 30 (వార్త):** వైసీపీ యువజన విభాగంలో శ్రీకాకుళం జిల్లాకు పార్టీ అధిష్టానం పెద్దపీట వేసింది. ఏకంగా ఐదుగురికి అవకాశం కల్పించింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మెంటాడ స్వరూప్, కార్యదర్శిగా యర్రా చక్రవర్తి, సంయుక్త కార్యదర్శులుగా నక్క రామరాజు, చింతు రాఘవరావు, పిన్నింటి సత్యంనాయుడులను నియమించింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా యువజన నాయకుడు మెంటాడ స్వరూప్‌కు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యమిచ్చారు. గతంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత యువజన విభాగం జోనల్ అధ్యక్షుడిగానూ సేవలు అందించారు. తాజాగా రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. అలాగే టెక్కలి నియోజకవర్గం దేవుపురం ఎంపీటీసీగా, గతంలో సర్పంచ్‌గా పనిచేసిన యర్రా చక్రవర్తిని యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. సంయుక్త కార్యదర్శిగా శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన నక్క రామరాజు నియమితులయ్యారు. గతంలో కూడా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగంలో పనిచేశారు. నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం బెలమర గ్రామానికి చెందిన చింతు రాఘవరావును, ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం జీఆర్‌పురం గ్రామానికి చెందిన పిన్నింటి సత్యంనాయుడును కూడా రాష్ట్ర యువజన విభాగంలో సంయుక్త కార్యదర్శులుగా నియమించారు. వీరి నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## కూటమి ప్రభుత్వంపై
# తీవ్ర వ్యతిరేకత

* 4న వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం
* మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు
* క్యాంపు కార్యాలయంలో శ్రేణులకు దిశానిర్దేశం

**శ్రీకాకుళం, మే 30 (వార్త):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలోనే రాష్ట్రంలో ఎక్కడికక్కడే వ్యతిరేకత వస్తోందని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వచ్చేనెల 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రేణులను కోరారు. ముందుగా ఏడురోడ్ల జంక్షన్ నుంచి డేఅండ్‌నైట్ మీదుగా జన సమూహంతో ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసంపై తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వాలన్నారు. పార్టీ అప్పగించిన పదవుల మేరకు వారివారి విభాగాలను కలుపుకొంటూ అందరితో కలిసి సమావేశాలు నిర్వహించాలన్నారు. గార, రూరల్ ప్రాంతంతో పాటు ప్రతి డివిజన్ నుంచి అధిక సంఖ్యలో జనాలు వచ్చేలా పార్టీ నేతలు చూసుకోవాల న్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అస్వస్థతకు గురై ఉపాధి హామీ కూలీ మృతి



**సరుబుజ్జిలి, మే 30(వార్త):** గత వారం రోజులుగా ఓ వ్యక్తి ఉపాధి హామీ పనులకు వెళ్తూ అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సరుబుజ్జిలి మండలం లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే సరుబుజ్జిలి మండలానికి చెందిన రామారావు అనే వ్యక్తి గత వారం రోజులుగా ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్తున్నాడు. శుక్రవారం ఉదయం రోజు వారీగా ఉపాధి హామీ పనులకు వెళ్ళగా అస్వస్థతకు గురి కావడంతో శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు మండల వైద్యాధికారి పేర్కొన్నారు. దీంతో ఉపాధి కూలీ రామారావు మృతికి గల కారణాలను, పంచనామా రిపోర్టులను పరిశీలించి పూర్తి నివేదికను వెల్లడించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు.

# ఉపాధి కూలీల సొమ్ములకు రెక్కలు..!

**-మస్టర్లు రెడీ..మాకివ్వాల్సింది ఇవ్వండి..**

**-కూలీ వద్ద వారానికి వంద వసూలు**

**-నెలకు లక్షల్లో వసూళ్లు**

(పలాస)

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో పలాస మండలములో పలు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి.. మీకు న్యాయం చేస్తాను.. అందుకు మాకు ఇవ్వాల్సిన మామూళ్ళు ఇవ్వండి. ఇక్కడ ఉపాధి పనులు నిర్వహణలో సినిమా దందా వసూళ్లు కు అధికారులు సహాయాన్ని తీసుకొని ఫీల్డ్ సహాయకులు అలాగే అధికార పార్టీకు చెందిన పెద్దలు కలసి ఇక్కడ ఉపాధి పనుల్లో అవినీతి జారుతుంది. నిజానికి కూలీ పనులకు సంబంధించి కొలతలు ప్రకారం పనులు చేస్తే కూలీ అనుకున్నట్టు గా వేతనం రాదని అందువల్ల మీకు తగని కూలీ అందేలా చేస్తామని అందుకు వారానికి వంద రూపాయలు ఒక్కక్క కూలి వద్ద నుంచి ముడుపులు ఇవ్వాలన్న ఒప్పందము కుదుర్చుకొని ఈ అక్రమ వసూలు దందా నడుస్తుంది. దీనికి క్షేత్రస్థాయి సిబ్బంది మధ్య వర్తులుగా ఉండి ఆఫ్లైన్ విధానంలో వసూలు చేసి వారము వారము మండల అధికారులకు సమర్పిస్తున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. ఇటు అధికారులు అటు కింది స్థాయి సిబ్బంది కు తోడు అధికార పార్టీ పెద్దలు అండ తోడవడంతో వంద రూపాయలు దందా రన్నవుతుంది. ఉపాధి హామీ పనుల్లో దొంగ మస్టర్ల దందా ఆగడం లేదు. చేయని పనులకు డబ్బులు తీసుకునే వారు కొందరైతే, ఎక్కువ మస్టర్లు చూపించి ప్రజాధనాన్ని లూటీ చేసేవారు మరికొందరు. వైఎస్సార్సీపీ హయాంలో అక్రమాలకు అలవాటు పడిన కొందరు అధికారులు ఇంకా అదే ధోరణి కొనసాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పది నెలలుగా కూటమి ప్రభుత్వం కళ్లెం వేస్తున్నా అడ్డగోలు పనులకు అలవాటు పడిన కొందరు మాత్రం తీరు మార్చుకోవటం లేదు. కూలీల పేర్లతో బోగస్ మస్టర్లు వేసి వేతనాల సొమ్ము స్వాహా చేస్తున్నారు. చేయని పనులకు కూడా రికార్డులు సృష్టించి నిధులు జేబుల్లో వేసుకుంటున్నారు. నిఘా బృందాలు ఇటీవల కొన్ని జిల్లాల్లో చేసిన ఆకస్మిక తనిఖీల్లో అనేక అక్రమాలు వెలుగు చూశాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



# బుడ్డవలస రోడ్డుకు మోక్షమెప్పుడు..?



**(సరుబుజ్జిలి)**

బుడ్డవలస జంక్షన్ నుంచి బుడ్డవలస వరకు కిలోమీటరు రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఏడాది దాటిపోయింది. దీంతో ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడెప్పుడా అని ప్రజలు ఎదురుచూస్తున్నా ఇక మీ కష్టాలు తీరినట్లే అని గత ఏడాది నుండి ఒకటికి పదిసార్లు పేపర్ స్టేట్ మెంట్ ఇస్తూనే ఉన్నారు. కానీ ఆ రోడ్డు పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. రోడ్డు పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయని గొప్పలు చెప్పడం తప్ప, రాష్ట్ర ప్రభుత్వం కానీ స్థానిక ప్రజా ప్రతినిధులు కానీ చేసింది ఏమి లేదని స్థానిక ప్రజలు, ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్తూరు కోర్టుకు హాజరైన కలమట

**కొత్తూరు, మే 30(వార్త):** గత ప్రభుత్వ అధికారంలో హిరమండలం జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో నాటి వైకాపా ప్రభుత్వం కక్షపూరితంగా జెడ్పిటిసి ఎన్నికల ఫలితల రోజు నాడు అధికార బలంతో మాజీ టీడీపీ ఎమ్మెల్యే వెంకటరమణ మూర్తి, కలమట సాగర్ లతో పాటు 8 మందిపై అక్రమ కేసులు పెట్టడంతో శుక్రవారం నాడు కొత్తూరు కోర్టుకు వాయిదాకు బాధితులతో పాటు మాజీ ఎమ్మెల్యే వెంకటరమణమూర్తి కూడా రావటం జరిగింది. అలాగే గతంలో ప్రభుత్వం భవనాలకు వైకాపా రంగులు వేస్తున్నారని అడిగినందుకు గాను మరో కేసులో తెదేపా రాష్ట్ర కార్యదర్శి సాగర్ తో పాటు 14 మందిపై అక్రమ కేసులు పెట్టడంతో నేడు కోర్టు వాయిదాకు బాధిత నాయకులతో పాటు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ హాజరైయ్యారు.



# శాస్త్రీయ సమాజ నిర్మాణానికి జనవిజ్ఞాన వేదికలో చేరండి



**శ్రీకాకుళం, మే 30(వార్త):** శ్రీకాకుళంలోని యుటిఎఫ్ భవన్లో జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు అధ్యక్షతన జనవిజ్ఞాన వేదిక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదికలో చేరాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరండి పోస్టరును జన విజ్ఞాన వేదిక జిల్లా సీనియర్ నాయకులు, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి మోహన్ రావు, విజయనగరం జిల్లా జేవివి గౌరవ అధ్యక్షులు జర్జన నీలయ్య, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు కొండపల్లి గౌరు నాయుడు, శ్రీకాకుళం జిల్లా జెవివి అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సంవత్సరం జెవివి మొదటి సభ్యత్వాన్ని బొడ్డేపల్లి మోహన రావు స్వీకరించారు. సమావేశంలో జిల్లా కోశాధికారి వివిఎస్ కుమార్, జిల్లా కార్యదర్శి ఆర్ సురేష్ బాబు, పెంకి చైతన్యకుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పొందూరు అప్పారావు, పూర్వ జిల్లా కార్యదర్శి పి మురళీధర్, పర్యావరణ సబ్ కమిటీ కన్వీనర్ పూజారి గోవిందరావు, కల్చరల్ కమిటీ సబ్ కమిటీ కన్వీనర్ సామ సంజీవరావు, ఎడ్యుకేషన్ సబ్ కమిటీ కన్వీనర్ పాలవలస ధర్మారావు, సైన్స్ అండ్ కమ్యూనికేషన్ జిల్లా కో కన్వీనర్ సిహెచ్ ఉమామహేశ్వరరావు,సమత జిల్లా కోకన్వీనర్ తంగి ఎర్రమ్మ, ప్రజారోగ్య వేదిక జిల్లా కన్వీనర్ గంటా సతీష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆగతముడి వాసుదేవరావు, సిఐటియు సిటీ కన్వీనర్ రట్టి ప్రకాష్, జెవివి జిల్లా నాయకులు బెండి సూర్యనారాయణ, ఎస్ రాజేష్ బాబు, సిహెచ్ అమ్మి నాయుడు,నీలం రాజు కృష్ణారావు, పి శ్రీనివాస రావు,పర్యావరణ సభ కమిటీ కోకన్వీనర్ పొట్నూరు జగదీశ్వరరావు తదితరులు చర్చలలో పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక సభ్యత్వ క్యాంపెయిన్ జూన్ ఫస్ట్ నుండి జూలై 15 వరకు నిర్వహించాలని, మండల మహాసభలు జూలై నెలలో నిర్వహించాలని, జిల్లా మహాసభలు జూలై 27న నిర్వహించుకోవాలని సమావేశం నిర్ణయించింది.



## పెద్దపాడు గురుకులం ప్రిన్సిపాల్‌గా సత్యవతి

**శ్రీకాకుళం, మే 30(వార్త):** పెదపాడులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల (బాలికలు) కళాశాల ప్రిన్సిపాల్ గా సరెళ్ల సత్యవతి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం తామరాపల్లి బాలికల గురుకుల కళాశాలలో తెలుగు జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్న సత్యవతికి రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా పదోన్నతి లభించింది. కాగా పెద్దపాడు ఇంఛార్జి ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న బి.మాధవీలత నుంచి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 1996లో సర్వీసులో చేరిన సత్యవతి దుప్పలవలస, తామరాపల్లి, ఎచ్చెర్ల, నందిగాం గురుకుల పాఠశాలల్లో సేవలందించారు. తనకు ప్రిన్సిపాల్ పదోన్నతి వచ్చిన సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ జి. గ్రేసీ, గౌరవ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ కు సత్యవతి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రిన్సిపాల్స్ కృష్ణతార, రంగమణి, మాధవీలత, సిబ్బంది సీమల పుష్పవేణి, రమణయ్య, ప్రమీల, బోని భవాని, సరిత, ఝాన్సీ, అరుణకుమారి, పూర్ణ తదితరులు అభినందించారు.

## 300 మందితో యోగాంధ్ర



**శ్రీకాకుళం, మే 30(వార్త):** యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు 80 అడుగుల రోడ్డులోని ఆనందమయి ఫంక్షన్ హాల్ వద్ద యోగా శిబిరం నిర్వహించారు. ఆయుష్ శాఖతో కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 300 మంది క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు. కోచ్‌లు ఎల్. రాజశేఖర్, డి. లక్ష్మణరావు, బి. గోవిందరావు, పి.ఎస్. మనికుమార్, కె. హరికృష్ణ, ఎల్. అనిల్‌కుమార్, ఎం. ఉమామహేశ్వరరావు, ఎస్. సింహాచలం, జి. అర్జున్ రెడ్డి, ఐ. అప్పన్న, పి. చంద్రశేఖర్, జి. శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు. డీఎస్‌ఏ సిబ్బంది ఉపేంద్ర, సీఈటీఎస్‌ఆర్‌ఐ సీఈఓ బి.వి. ప్రసాద్‌రావు, ఆయుష్ విభాగం ఇన్‌చార్జ్ డా. జగదీష్ ఆధ్వర్యంలో యోగా మాస్టర్లు మురళీకృష్ణ, శేఖర్, మురళీధర్ యోగా సాధనకు మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డా. కె. శ్రీధర్ రావు మాట్లాడుతూ, "యోగం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందని, క్రీడాకారులలో దృఢమైన ఏకాగ్రతను పెంచేందుకు యోగం కీలక పాత్ర పోషిస్తుందని" తెలిపారు.

## శాంతికి అభినందనలు తెలిపిన బూర్లే శ్రీను



**కొత్తూరు, మే 30(వార్త):** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పాతపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతిని రాష్ట్ర వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా నియమించినందున కొత్తూరు మండల వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బూర్లె శ్రీనివాస్ రావు పాతపట్నం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి రెడ్డి శాంతిని దుశ్సాలువా కప్పి అభినందనలు తెలియజేసారు.

## తిరుమలేశున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే శిరీష

**పలాస, మే 30(వార్త) :** తిరుమలలో వేంచేసియున్న కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష టీడీపీ నాయకులతో కలసి శుక్రవారం దర్శించుకున్నారు. కడపలో నిర్వహించిన మహానాడు-2025లో పాల్గొని తిరుగు ప్రయాణంలో స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, పీరికట్ల విఠల్ రావు, సప్ప నవీన్ కుమార్, తమ్మినేని గంగారాం, మల్లిపెద్ది నరేంద్ర బాబు (చిన్ని), తదితరులు ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అగ్నిప్రమాద బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి

**ఇచ్ఛాపురం, మే 30(వార్త):** కంచిలి మండలం చిల్లపుట్టుగ గ్రామంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందివ్వాలని సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. వివరాలు తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేసారని చెప్పారు.





## బెట్టింగ్‌రాయుళ్ల అరెస్టు

**శ్రీకాకుళం, మే 30(వార్త):** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా బెట్టింగ్‌కు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసినట్లు అదనపు ఎస్పి కె.వి రమణ, డిఎస్పి సిహెచ్ వివేకానంద్ తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడారు. ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, ప్రత్యేక పోలీసు బృందాల నిఘాతో బెట్టింగ్ పాల్పడుతున్న వ్యక్తులను శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు చేసి నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఎచ్చెర్ల మండలం పొన్నాడకు చెందిన పాలక కిషోర్, కర్రీ రవితేజ, బైరీ ఉపేంద్ర, విశాఖకు చెందిన దున్న మన్మధరావు, శ్రీకాకుళం మండలం ఒప్పంగి గ్రామానికి చెందిన మంత్రి ధనుంజయరావు, విశాఖకు చెందిన దయాల శ్రీనివాసరావు, సంగీత లక్ష్మిలను అరెస్టు చేసినట్టు తెలిపారు. రొక్కం తనూజ్ పరారీలో ఉన్నాడన్నారు. వీరిని పట్టుకోవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన సీఐలు పైడిపు నాయుడు, అవతారం, ఎచ్చెర్ల ఎస్సై వి సందీప్ కుమార్, రూరల్ ఎస్సై రాము, ఏఎస్ఐ కే రమేష్ దేవ్, శ్రీనివాస రావు,పోలీస్ కానిస్టేబుల్ కే దివాకర్ కే శ్రీనివాసరావు సిహెచ్, గణేష్, రామారావు , నారాయణ రావును జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసించారు.

## 1 నుంచి డిపోల ద్వారా రేషన్ సరుకులు

**సరుబుజ్జిలి/ఇచ్ఛాపురం, మే 30(వార్త):** రేషన్ కార్డుదారులకు జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లోనే నిత్యావసర సరుకులు ఇవ్వనున్నారు. బియ్యం, పంచదార, ఇతర రేషన్ సరకులను పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఎండీయూ వాహనాలను నిలిపివేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో మండల కేంద్రాల నుంచి స్టాకును రేషన్ షాపులకు తరలిస్తున్నారు. అటు 65 ఏళు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు మాత్రం రేషన్ డీలర్లు ఇంటికి తీసుకొచ్చి సరకులు సరఫరా చేస్తారు. అన్ని డిపోలలో సి సి కెమెరా ల పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. ఈ నెల 1న డిపోలను పూలతో అలంకరించాలని డీలర్లను ఇచ్ఛాపురం తహసీల్దార్ వెంకటరావు ఆదేశించారు.

## టైలరింగ్ శిక్షణ కేంద్రం పరిశీలన

**కొత్తూరు, మే 30(వార్త):** కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నాడు మహిళ టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని బీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ గడ్డెమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోనే అన్నీ మహిళ టైలరింగ్ శిక్షణ కేంద్రాల కంటే పర్ఫామెన్స్, అటెండెన్స్ లో మొదటి స్థానంలో ఉందని, ఇందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని నిరంతరం వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పర్యవేక్షించడం, ప్రోత్సాహమే కారణమన్నారు. ఆయన అంకితభావాన్ని కొనియాడారు. దీనికి అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తామని, ఎమ్మెల్యే ద్వారా మరిన్ని టైలరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నీరజ, నీటి సంఘం అధ్యక్షులు బోర శ్రీరాములు, పడాల వెంకటకృష్ణ పాల్గొన్నారు.



## ఆటోలకు క్యూ అర్ కోడ్ స్టిక్కర్లు



**ఇచ్ఛాపురం, మే 30(వార్త):** ఇచ్ఛాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలకు క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను అతికించారు .జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టౌన్ ఎస్ ఐ ఎమ్. ముకుందరావు స్టిక్కర్లను అతికించారు. ఈ కోడ్ ను స్కానింగ్ చేస్తే ఆటో డ్రైవర్ పేరు, లైసెన్సు ,బ్యాడ్జి ,ఇన్సూరెన్స్, పర్మిట్ తదితర అన్ని వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రమాదాలు జరిగేటప్పుడు వెంటనే చర్యలు తీసుకునేందుకు మహిళలకు, ప్రయాణికులకు రక్షణ నిమిత్తం క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లు ఆటోలకు అతికిస్తున్నారు.

## చంద్రశేఖరస్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవాలు

**ఇచ్ఛాపురం, మే 30(వార్త):** స్థానిక ఏఎస్ పేటలో జీర్ణోదరణ చేసి నూతనంగా నిర్మించిన ఉమా సహిత చంద్రశేఖర స్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం విగ్నేశ్వర పూజ, మండపా రాధన, అంకురార్పణ చేపట్టారు. ధాన్యది వాసం ,హోమం నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 4న 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి

**-వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్ పిలుపు**

**శ్రీకాకుళం, మే 30(వార్త):** రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 4న నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలను మోసం చేసి, ఆశలపై నీళ్లు చల్లింది. ఆ బాధలను ప్రజల తరపున వెల్లడించేందుకు, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు జూన్ 4న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో 'వెన్నుపోటు దినం' నిర్వహించాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు" అని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ర్యాలీలుగా వెళ్లి కలెక్టర్లకు, నియోజకవర్గ స్థాయి అధికారులకు జూన్ 4న మెమోరాండం ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు."ఇది ప్రజలతో ఉన్న మమకారాన్ని చాటే సమయం. అన్ని వర్గాల సమస్యలకు అండగా నిలవాల్సిన సందర్భం. అందువల్ల ప్రతి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం జరిపి, ప్రజలను భాగస్వామ్యం చేయాలి. అంతేగాక, రెండు రోజుల్లో అన్ని మండల కేంద్రాల్లో పోస్టర్ రిలీజ్ కార్యక్రమాలు చేపట్టాలి" అని సూచించారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి బలంగా తెలియజేయాలని ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు.



# రైస్ పుల్లింగ్ ముఠా అరెస్టు

**- లావాదేవీలు జరుగుతున్న చోట ముఠాని చాకచక్యంగా పట్టుకున్న సరుబుజ్జిలి పోలీసులు**

**-కేసు వివరాలను వెల్లడించిన ఏఎస్పీ రమణ**



**శ్రీకాకుళం, మే 30(వార్త):** అక్షయ పాత్ర, రైస్ పుల్లింగ్ పేరిట మాసాలకు పాల్పడుతున్న ముఠాని అరెస్టు చేసినట్లు అదనపు ఎస్పీ కేవీ రమణ,డి.ఎస్.పి సిహెచ్ వివేకానంద తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడారు. విశాఖపట్నంకు చెందిన రవిశంకర్, స్నేహితులు రుద్రరాజు వెంకటారంగ రాజు, కనకరాజు, రఘునాధరావు,మురళీకృష్ణ, గరిక శ్రీను, కొండ వెంకట నాగ సత్యన్నారాయణ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, కరోన కారణంగా వ్యాపారంలో ఆర్థికంగా నష్టపోయి, సులభంగా డబ్బులు సంపాదించా లనే ఉద్దేశ్యంతో గతంలో అనుభమున్న రవి శంకర్ మధ్యవర్తిత్వం ద్వారా పూని భద్రయ్య వద్ద, పురాతన వస్తువు అయిన రైస్ పుల్లింగ్ అక్షయ పాత్ర ను 25 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. ఈ నెల 29న మధ్యాన్నం ఒంటి గంట సమయంలో 5 లక్షలు అడ్వాన్స్ ఇస్తుండగా సరుబుజ్జిలి ఎస్ఐ, వారి సిబ్బందితో పట్టుకుని అదుపులోకి తీసుకుని విచారించి, అరెస్టు చేశారు. ఈ కేసు చేధించడంలో ప్రతిభా కనబరిచిన. పి. సత్యన్నారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఆమదాలవలస, ఎస్.హైమవతి, ఎస్ఐ సరుబుజ్జిలి, సిబ్బంది జనార్ధనరావు, తిరుపతిరావు, గణపతిరావు, సత్యనారాయణ, లక్ష్మణరావు, నర్సింగరావు, సంతోష్‌ను ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# కార్మికులకు వెన్నుదన్నుగా నిలిచేది సీఐటీయూ

**-ఘనంగా ఆవిర్భావ దినోత్సవం**

**పలాస, మే 30 (వార్త):** కార్మికులకు వెన్నుదన్నుగా నిలిచేది, పోరాటాల సారధి, కార్మిక వర్గ వేగుచుక్క సీఐటీయూ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా కార్మికుల పని ప్రదేశాలలో సీఐటీయూ జండా శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 1970 లో సీఐటీయూ ఆవిర్భవించిన నుండి కార్మికులకు వెన్నుదన్నుగా నిలిచి వారి సమస్యలు పరిష్కారంలో అనేక విజయాలు సాధించిందని అన్నారు. దేశంలో ఏ కార్మికునికి సమస్య ఎదురైనా ముందుగా గుర్తుకు వచ్చేది సీఐటీయూ నేనని అన్నారు. కార్మికవర్గంతో పెనవేసుకు పోయి వారి హక్కుల పట్ల నిజాయితీగా, నిబద్దతతో పని చేసే సంఘంగా సీఐటీయూ ఖ్యాతి గడించిందని తెలిపారు.ఐక్యత పోరాటం నినాదంతో అజేయంగా సాగుతున్న సీఐటీయూను మరింత బలోపేతం చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జులై తొమ్మిదిన జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ మురగన్, యం రవి,శకుంతల, గురువారి, పద్మ, సంతోష్, శేఖర్, టునా నాయక్, బి గోపి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



**ఎచ్చెర్ల, మే 30(వార్త):** కార్మిక హక్కులు కోసం, సమస్యలు పరిష్కారం కొరకు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వం రావు పిలుపునిచ్చారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎచ్చెర్ల మండలం కేంద్రం ఎపిబిసిఎల్ డిపో వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, నాగార్జున అగ్రికెమ్ వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ "ఐక్యత - పోరాటం" నినాదంతో 1970 మే 30న సిఐటియు ఆవిర్భవించిందని అన్నారు. మొదటిలో చిన్న యూనియన్ గా ఉన్నా సరే 1970వ దశకంలో రైల్వే కార్మికులను ఐక్యం చేసి 20 రోజుల సమ్మెతో కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించిన దశ నుండి నేడు కార్మిక సంఘాలన్నింటినీ ఐక్యం చేసి ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలకు వ్యతిరేక పోరాటంలో అగ్రభాగాన నిలుస్తున్నదని అన్నారు. సిఐటియు కార్మికుల హక్కులు కోసం, సమస్యలు పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించిందని, విశాల కార్మికవర్గ ఐక్యత కోసం సిఐటియు కృషి చేస్తోందని తెలిపారు. సిఐటియు ఏర్పడినప్పటి నుండి కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై రాజీలేని పోరాటం చేసిందని గుర్తుచేశారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణ, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కోరుతూ జూలై 9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపికి పాలకులకు ప్రజలు ప్రయోజనాలు కంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ ల ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడం ద్వారా దోపిడీ, పీడన లేని సమాజం సిఐటియు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున అగ్రికెమ్ యూనియన్ నాయకులు అంబటి. సత్యన్నారాయణ, మాన్యం.రమణ, బంగ్రరాజు, రమణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546